అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ రోదసి యాత్ర నిలిచిపోయింది. | 1

నారద వర్తమాన సమాచారం

అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ రోదసి యాత్ర నిలిచిపోయింది.

వారు వెళ్లాల్సిన బోయింగ్ స్టార్లైనర్ వ్యోమనౌక ను మోసుకెళ్లాల్సిన రాకెట్లో సాంకేతికత లోపం తలెత్తడమే దీనికి కారణం.

భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 8.04 గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉంది.

చివర్లో గుర్తించిన లోపం కారణంగా ప్రస్తుతానికి ఈ మిషన్ను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా (ఎన్ ఏ ఎస్ ఏ) ప్రకటించింది.

తిరిగి ఎప్పుడు చేపడతారనేది మాత్రం వెల్లడించలేదు.